పత్రికా ప్రకటన

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ టీ-షర్ట్ ఆవిష్కరించిన**
**కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజబాబు**

- రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) చాలా సాధారణంగా 3 ఏళ్ల వయస్సులోపలి పిల్లలను ప్రభావితం చేస్తుంది (90%)
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటి కాన్సర్ కేసులలో 20 నుంచి 25% భారతదేశంలో ఉన్నాయి, మరియు ప్రపంచవ్యాప్తంగా 50% కేసులలో వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం మరియు సరిపోని చికిత్స కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.
- కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు.
- వైటథాన్ రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) ఉన్న పిల్లలకొరకు అవగాహన పెంచడం మరియు నిధులు సేకరించడానికి ఎల్విపిఇఐ నిర్వహిస్తున్న ఒక లక్ష్య-సంబంధిత నడక
- విజయవాడ వైటథాన్ నడక 2వ ఎడిషన్ 2023 మే 21వ తేదీన నిర్వహించబడుతుంది

**విజయవాడ, మే 17, 2023: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) నిర్వహిస్తున్న విజయవాడ వైటథాన్ నడక రెండవ ఎడిషన్ కొరకు టీ-షర్టును కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజబాబు ఆవిష్కరించారు.**

వైటథాన్ పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టోమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. 2018లో హైదరాబాదులో ప్రారంభించబడిన వైటథాన్ గత ఏడాదినుంచి విజయవాడ, విశాఖపట్నం మరియు భువనేశ్వర్‌లకు తన పరిధిని విస్తరించింది. విజయవాడ వైటథాన్ నడక రెండవ ఎడిషన్ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో 2023 మే 21వ తేదీన నిర్వహించబడుతుంది. నడకలో రెండు శ్రేణులు ఉన్నాయి: 5 కిమీ మరియు 3 కిమీ.

పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం (తెల్లని కాంతి) రెటినోబ్లాస్టోమా అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి. ఈ నడకద్వారా, పిల్లల కంటిలో ఒక 'తెల్లని ప్రతిబింబం' ఉన్నట్లు గమనిస్తే, సత్వర వైద్య జోక్యం అవసరమైన కంటి కాన్సర్ లక్షణమని ప్రజలలో అవగాహన పెంచాలని ఎల్విపిఇఐ ఉద్దేశిస్తున్నది. అందుకే కార్యక్రమాన్ని 'వైటథాన్' అని పేరు పెట్టారు.

రెటినోబ్లాస్టోమా చికిత్స ఖరీదైనది మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది. ఈ నడకద్వారా సేకరించిన నిధులను రెటినోబ్లాస్టోమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత చికిత్స అందించడానికి వెచ్చిస్తారు. అదనంగా, నిధులు ఈ వ్యాధికి వినూత్న చికిత్సా ప్రత్యామ్నాయాలను రూపొందించే పరిశోధనకు సహాయపడతాయి. వైటథాన్ నుంచి సేకరించిన నిధులు ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటిలో రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సరున్న 2000కు పైగా పిల్లల చికిత్సకు మద్దతునిచ్చాయి.

**హిమబిందు యలమంచిలి ఐ కాన్సర్ సెంటర్లో ఆక్యులర్ ఆంకాలజిస్ట్ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణ అధిపతి డా అనసూవా కపూర్** మాట్లాడుతూ "పిల్లలలో రెటినోబ్లాస్టోమా సాధారణ లక్షణాలపట్ల అవగాహన కలిగించడం మరియు సకాలంలో వైద్య సంరక్షణ పొందడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు (ముఖ్యంగా యువ తల్లిదండ్రులు) అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు" అన్నారు.

చిన్నపిల్లలలో రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ త్వరిత రోగనిర్ధారణ మరియు చికిత్స గురించిన అవగాహన కలిగించడంలో మాకు సహాయపడుతున్నందుకు శ్రీ పి రాజబాబుకు మేము కృతజ్ఞులమై ఉన్నాము. కలసికట్టుగా మనం ప్రతిజ్ఞ చేద్దాము – అవగాహన మరియు చికిత్సా లేమి కారణంగా ఏ బిడ్డా కంటి కాన్సరువలన మరణించదు" అని ఆమె జోడించారు.

విజయవాడ వైటథాన్ 2023 కొరకు రిజిస్టర్ చేసుకోవడానికి క్లిక్ చేయండి: https://rzp.io/l/FRciCzv

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 275 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.